MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
GHMC hmda Growing Global TS-bPASS
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 1-7-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# ఇక నోటీసులు

## భూభారతి దరఖాస్తుదారులకు నోటీసుల జారీకి అధికారుల సన్నాహాలు

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయికి బృందాలు

## తుది దశకు చేరుకున్న ఆన్‌లైన్ ప్రక్రియ

మిగతా 2లో

నల్లగొండ, క్రైమ్ మిర్రర్): భూభారతిలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై అధికారులు దృష్టిసారించారు. దరఖాస్తులకు సంబంధించి నోటీసులు జారీ చేసే ప్రక్రియను ప్రారంభించేందుకు రెవెన్యూ యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు తహసీల్దార్ కార్యాలయాల్లో నోటీసు లు సిద్ధమవుతున్నాయి.దజిల్లాలో ఈ నెల 3నుంచి 20వ తేదీ వరకు అధికారులు రెవెన్యూ సదస్సులను విజయవంతంగా నిర్వహించారు. పలు సమస్యల పరిష్కారం కోరుతూ ఈ సదస్సుల్లో రైతులు దరఖాస్తు చేసుకున్నారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 1,136 రెవెన్యూ గ్రామాల్లో నిర్వహించిన సదస్సుల్లో మొత్తం 71,823 దరఖాస్తులు వచ్చా యి. వాటిలో యాదాద్రి జిల్లాలో 14,328 దరఖాస్తులు, నల్లగొండ జిల్లాలో 12,754, సూర్యాపేట జిల్లాలో 44,741 దరఖాస్తులు వచ్చాయి. వచ్చిన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను అధికారులు పూర్తిచేశారు.

దరఖాస్తుదారుల భూ సమస్య ఏంటి? ఇప్పటి వరకు ఎందుకు పరిష్కారం కాలేదు? ప్రస్తుతం పరిష్కారమార్గానికి తీసుకోవాల్సిన చర్యలు ఏంటి? అనే సమాలోచనలు చేస్తూ దరఖాస్తులను తిరస్కరించాల్సిన పరిస్థితి వస్తే అర్జీదారులకు సమగ్రంగా సమాధానం ఇచ్చేందుకు యంత్రాంగం సన్నద్ధమవుతోంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ప్రతీ దరఖాస్తుకు ఎండార్స్‌మెంట్(సమాధాన నోటీసు) ఇచ్చేందుకు రెవెన్యూ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. మరో మూడు, నాలుగు రోజుల్లో రెవెన్యూ గ్రామాల వారీగా నోటీసులు అందజేయనున్నారు. అనంతరం క్షేత్రస్థాయిలో పర్యటించేందుకు బృందాలు ఏర్పాటుచేసే ప్రక్రియపై ఉమ్మడి జిల్లా యంత్రాంగం కసరత్తు చేస్తోంది.

# ఎల్బీ స్టేడియంలో 4వ తేదీన జరిగే ఖర్గే సభను విజయవంతం చేయాలి

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

### 4న హైదరాబాద్‌కు ఖర్గే రాక.. ఎల్బీ స్టేడియంలో బహిరంగ సభ

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** చేవెళ్ళ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య జై బాపు, జై భీం, జై సంవిదాన్ కార్యక్రమంలో భాగంగా జూలై 4వ తేదీన హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో జరిగే సభకు ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే రానున్న సందర్భంగా పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ కమిటీల సభ్యులు సభకు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించిన కమీషనర్ శరత్‌చంద్ర

**గండిపేట్(క్రైం మిర్రర్):** కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళికలో భాగంగా సోమవారం 21వ డివిజన్‌లోని ఇందద్రరెడ్డినగర్ కాలనీలో తడి, పొడి, హానికర చెత్తపై కాలనీ ప్రజలకు అవగాహన కల్పించారు. అండర్ గ్రౌండ్ డ్రై నేజీ క్లీనింగ్ ప్రక్రియను బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర పరిశీలించి అవసరమైన సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, ఏఈఈ వి.రాజ్‌కుమార్, జి.వెంకట్‌రెడ్డి, వార్డు ఆఫీసర్ అర్షియ మహేజా బీన్, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఇక నోటీసులు

భూభారతి చట్టం అమలులో భాగంగా రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల్లో అధిక శాతం సర్వే నెంబర్లు, పేర్లు మిస్సింగ్‌లతో పాటు సాదాబైనామా దరఖాస్తులు ఉన్నాయి. సాదాబైనామా దరఖాస్తులు జిల్లాలో 3,458, వరకు వచ్చాయి. వీటి పరిష్కారానికి రైతులు వేచిచూస్తున్నారు. అయితే రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులకు సంబంధించి నోటీసులు జారీ చేసేందుకు రెవెన్యూ అధికారులు సిద్ధమవుతున్నారు. నోటీసు ప్రతి ఒకటి రైతుకు, మరొకటి పంచాయతీ కార్యాలయం, ఇంకోటి తహసీల్దార్ కార్యాలయంలోని నోటీసు బోర్డులో అంటించనున్నారు. నోటీసులో పేర్కొన్న అంశాలకు సంబంధించిన అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించనున్నారు. ఈ నోటీసులను గ్రామాల వారీగా జారీచేయనున్నారు. ముందుగా మిస్సింగ్ నెంబర్లు, పేర్లు, పెండింగ్ మ్యుటేషన్, సర్వే నెంబర్లలో, పేర్లలో తప్పుల సవరణలతో పాటు చిన్న చిన్న సమస్యలను వెనువెంటనే పరిష్కరించేందుకు అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నారు. ధరణితో భూరికార్డుల్లో పలు తప్పులు దొర్లాయి. ప్రధానంగా రైతుల భూములు మరొకరి ఖాతాల్లో వెళ్లడం, పేరు తప్పుగా పడటం, సర్వేనెంబర్లు మార్పులు కావడంతో పాటు, భూమి ఉండి కూడా రికార్డుల్లో లేని వారిగా మారిపోయారు. కోర్టు కేసులు ఉన్న భూములు కాకుండా రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో దరఖాస్తులన్నీ నెలరోజుల్లోగా పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. వీటిలో మ్యుటేషన్, పేర్లు మార్పిడి, పట్టాదారు పాస్‌పుస్తకాలు, తదితర వాటికి ప్రాధాన్యం ఇస్తూ పరిష్కరించనున్నారు. పలు మండలాల్లో భూ సమస్యలు ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయి. అవి ఎందుకు పరిష్కారం కావడంలేదు? ఏళ్ల తరబడిగా ఎందుకు పెండింగ్‌లో ఉంటున్నాయి? ఏ అధికారి వద్ద సమస్యకు పరిష్కారం లభిస్తుందన్న పూర్తి సమాచారాన్ని సేకరించనున్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించే సమస్యలు,ఆర్డీవో, కలెక్టర్ స్థాయిలో పరిష్కరించే సమస్యలేంటో క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. నెలరోజుల్లో దరఖాస్తులను పరిష్కరించేందుకు ఆర్డీవోలు, తహసీల్దార్లు, కలెక్టరేట్‌లో వివిధ సెక్షన్ల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. భూభారతి చట్టం అమలులో పైలెట్ ప్రాజెక్టు కింద జిల్లాలోని ఆత్మకూరు(ఎం) మండలాన్ని తీసుకున్నారు. ఈ మండలంలో 776 దరఖాస్తులు అందాయి. వీటిలో 65 దరఖాస్తులను అధికారులు పరిష్కరించగా, 584 దరఖాస్తులను తిరస్కరించారు. మరో 127 దరఖాస్తులపై విచారణ కొనసాగుతోంది. కోర్టు కేసుల విషయంలో న్యాయ సలహా తీసుకునేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు.

**భూ సమస్యల పరిష్కారానికి చర్యలు :జి.వీరారెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ**

రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఆగస్టు 15 నాటికి పూర్తిస్థాయిలో పరిష్కరించేలా ప్రణాళిక రూపొందించాం. తహసీల్దార్‌లతో సమావేశాన్ని నిర్వహించి, నోటీసుల జారీతోపాటు తీసుకోవాల్సిన చర్యలను వివరించాం. మరో మూడు, నాలుగురోజుల్లో దరఖాస్తుదారులకు నోటీసులు అందజేస్తాం. ఆతరువాత వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం.

## ఇండ్ల స్థలాలు పంపిణి చేయాలి...

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 30(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల లచ్చమ్మగూడెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఇండ్ల స్థలాలను గ్రామం లో ని ఇండ్ల స్థలాలు లేని పేదల కు పంపిణి చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆ గ్రామ మాజీ సర్పంచ్ జక్కలి ఐలయ్య యాదవ్ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ని కోరారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు తో కలిసి తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. గ్రామం లో ఉన్న పేదల కు ఇండ్ల స్థలాలు ఇవ్వడం కోసం సర్వేనెంబర్ 66,67,68,69, లో 4.25 ఎకరాలు భూమి ప్రవేటు వ్యక్తి పట్టాదారు నుండి ప్రభుత్వం కొనుగోలు చేసిందని...ప్రజల కు పంపిణి చేయలేదని తహసీల్దార్ కు వివరించారు.తక్షణమే భూమి సర్వే చేసి హద్దు లను నిర్ణయించి.. ఇండ్ల స్థలాలు పంపిణి చేయాలనీ కోరారు. వెంటనే సర్వే చేసి.. ఇండ్ల స్థలాలు పంపిణి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ అన్నారు..ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి నోముల మాధవరెడ్డి. నాయకులు జక్కలి విక్రమ్, పగిళ్ల శేఖర్,వరకుప్పల ఇద్దయ్య తదితరులు ఉన్నారు





## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుంది

**నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాదర్శి మైలారం ప్రదీప్‌కుమార్**

**గండిపేట్(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తుందని నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాదర్శి మైలారం ప్రదీప్‌కుమార్ అన్నారు. వట్టినాగులపల్లిలోని 2వ వార్డులో ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులు దరా రాజు, పడేలా మల్లేష్, పడేలా లలితలు సోమవారం పునాది వేయడంతో ఈ పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం ద్వారా డబ్బులు అందించి పేద ప్రజల సొంతింటి కళను నెరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జీ లచ్చిరాం, నాయకులు బి.రాము, బి.అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.



## యువత కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళలా వెన్నుముకల ఉంటుంది

**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి పార్టీ ఇన్చార్జి బండి రమేష్**

**కూకట్ పల్లి, జూన్ 30 (క్రైమ్ మిర్రర్) :** కాంగ్రెస్ పార్టీకి యూత్ ఎల్లప్పుడూ వెన్నెముకలా ఉంటుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి సలీం ఆధ్వర్యంలో సోమవారం మూసాపేట్ లోని పార్టీ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ విజయవకాశాల్లో యూత్ కాంగ్రెస్ ప్రముఖ పాత్ర పోషిస్తుంది అన్నారు. రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ నాయకులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు, డివిజన్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

**ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలి ఎన్ ఎస్ యు ఐ నాయకులు డిమాండ్**




**కూకట్ పల్లి, జూన్ 30 (క్రైమ్ మిర్రర్) :** ఎన్ ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరి పిలుపుమేరకు రాజ్యాంగం నుండి సామ్యవాదం, సెక్యులరిజం పదాలను తొలగించాలని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హొసబాలే చేసిన అసంవిధానిక వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గణేష్ నగర్ నుండి ఐడిపిఎల్ చౌరస్తా వరకు నిర్వహించిన నిరసన ర్యాలీలో జాతీయ ఎన్ ఎస్ యు ఐ సమన్వయకర్త మన్నె జీవన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్ధన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుందన్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకులు మన్నె జీవన్, గొల్ల జాన్, కుందన్ యాదవ్ వర్ధన్, మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై, రాజ్యాంగంలో ఉన్న సెక్యూరిజం సోషలిజం తీసివేయాలని అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి ఆర్ఎస్ఎస్ మోహన్ భగవత్, దత్తాత్రేయ దిష్టిబొమ్మ ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఒక్క వైపు దేశ ప్రజలు అంత ఐక్యత తో ముందు సాగుతుంటే ఆర్ఎస్ఎస్ దేశ ప్రజలలో విషం నింపే ప్రయత్నం చేస్తుంది. ఈ ఒక్క కుట్రను దేశ ప్రజలు అంత తిప్పి కొడుతారు అని విద్యార్థి నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు రిత్విక్, ప్రవీణ్, సాద్విక్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గుంతలు పడ్డ సీసీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టి ప్రమాదాల గురి కాకుండా ప్రజల ప్రాణాలను కాపాడాలి

**సిపిఎం డిమాండ్**



**భూదాన్ పోచంపల్లి, జూన్ 30(క్రైమ్ మిర్రర్):** గుంతలు పడ్డ సీసీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టి ప్రమాదాలకు గురికాకుండా ప్రజల ప్రాణాలను కాపాడాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పోచంపల్లి మండలం పిల్లాయపల్లి గ్రామంలోని అంకం ఎల్లయ్య ఇంటి నుండి గువ్వలేటి చౌరస్తా వరకు గుంతలు పడ్డ సీసీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ ఈ రోడ్డు వెంట అనేక మంది విద్యార్థులు స్కూలుకు పోయి వస్తారని, ఎస్సీ వాడ, కమలానగర్ కాలని వాసులు, రంగనాయక స్వామి దేవాలయం మైనార్టీలకు సంబంధించిన మజీద్ తో పాటు అనేకమంది రైతులు, వృత్తిదారులు నిత్యము వందలాదిమంది రాకపోకలను కొనసాగిస్తారని అన్నారు. ఈ రోడ్డు వెంబడి అధిక లోడుతో వందలాది లారీలు రాక పోకలవల్ల సీసీ రోడ్డు మొత్తం ధ్వంసమై కంకర తేలి గుంతలు పడి ప్రయాణికులు అనేక సందర్భంలో ప్రమాదాల గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గుంతలు పడ్డ సీసీ రోడ్డుకు మరమతులను తక్షణం చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ మాజీ కార్యదర్శి, మాజీ సర్పంచ్ గూడూరు అంజిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి , సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి, గ్రామ ప్రజలు కంజర్ల బిక్షపతి,కల్లేపల్లి కృష్ణ పాల్గొన్నారు.

# బెల్టు షాపుల నిర్మూలనతో కొట్లాట కేసుల సంఖ్య తగ్గింది

**చండూరు సిఐ ఆదిరెడ్డి**



**చండూరు, క్రైమ్ మిర్రర్:** బెల్ట్ షాపుల నిర్మూలన తర్వాత చండూరు సర్కిల్ పరిధిలో కొట్లాట కేసుల సంఖ్య ఘణనీయంగా తగ్గిందని చండూరు సిఐ ఆదిరెడ్డి తెలిపారు.సోమవారం చండూరు సర్కిల్ స్టేషన్లో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నిజానికి చండూరు పోలీస్ స్టేషన్ పరిధి చాలా ప్రశాంతమైన ప్రాంతమని ఆయన వెల్లడించారు. జిల్లాలో జరిగే నేర సంఖ్యలో ఇక్కడ తక్కువ కేసులు నమోదు అవుతున్నాయని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ ఇక్కడ లేవని.. ఇక్కడికి హైదరాబాద్ ఇతర ప్రాంతాల నుంచి వస్తుందని వాటి పైన ఎప్పటికప్పుడు నిఘా పెట్టి కేసులు చేస్తున్నట్టు తెలిపారు. అనుమానితులను ఎప్పటికప్పుడు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్లోని కిట్ల ద్వారా పరీక్షించి పాజిటివ్ వచ్చిన వారికి కేసులు నమోదు చేస్తున్నామన్నారు. ప్రజల ధన, మాన,ప్రాణ రక్షణే తమ ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్టు తెలిపారు. ప్రజలందరూ ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల పైన అవేర్నెస్ కలిగి ఉండాలని కోరారు. ద్విచక్ర వాహనాన్ని బయటికి తీసినప్పుడు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో పాటు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ఉండాలని ఆయన సూచించారు. తాగి వాహనాలు నడిపిన హెల్మెట్ ధరించకపోయిన చర్యలు తప్పు అన్నారు. ఇందుకు సంబంధించి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కూడా సూచనలు చేశారని తెలిపారు. త్వరలో విద్యార్థి దశ నుండే పిల్లల్లో అవగాహన కార్యక్రమాలు పెంచే కార్యక్రమం జరగబోతుంది అన్నారు. రోడ్లపై ద్విచక్ర వాహనాలపై అనవసరమైన శబ్దాలు చేస్తూ తిరిగే వారి పైన చర్యలు ఉంటాయన్నారు. మైనర్లకు బైకులు ఇస్తే తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్ పిలిచి అవగాహనపరిచే కార్యక్రమం కూడా ఉంటుందన్నారు. రాత్రి వేళల్లో అనవసరంగా రోడ్ల పైన తిరుగుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిని ఉపేక్షించేది లేదన్నారు. ఆయన వెంట చండూరు ఎస్సై ఎన్. వెంకన్న, ట్రైనీ ఎస్సై లింగారెడ్డి, సిబ్బంది ఉన్నారు.

# గుండాలలో పర్మినెంట్ వెటర్నరీ డాక్టర్ను నియమించాలి



**జియంపియస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు**



**గుండాల క్రైమ్ మిర్రర్ : యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాలలో పర్మినెంట్ వెటర్నరీ డాక్టర్ ను నియమించాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గుండాల ప్రాథమిక పశు వైద్యశాల ముందు జియంపియస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మద్దెపురం రాజు మాట్లాడుతూ గుండాల మండలంలోని రెండు ప్రాథమిక పశువైద్యశాలల్లో ఆరు పోస్టులకు గాను గత పది సంవత్సరాల నుండి సుద్దాల ఆఫీస్ సబ్ ఆర్డినేటర్ పోస్ట్ ఖాళీగా ఉండగా గత మూడు సంవత్సరాలుగా వి ఏ ఎస్, జె వివో, ఓ ఎస్ ముగ్గురు డిప్యూటేషన్ పై గుండాలలో వేతనాలు తీసుకుంటూ నల్గొండ,భువనగిరి,రాయిగిరి తదితర ప్రాంతాలలో విధులు నిర్వహిస్తూ ఈ ప్రాంత ప్రజలకు అన్యాయం చేస్తున్నారని వివరించారు.మండలంలో కేవలం గుండాలలో వెటర్నరీ అసిస్టెంట్, సుద్దాలలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ఇద్దరు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని వివరించారు.అనంతరం వెటర్నరీ డాక్టర్ యాకుబ్ తో మాట్లాడుతూ వెటర్నరీ సిబ్బంది ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి పదకొండు గంటల వరకు గొర్రెల కాపరులకు అందుబాటులో ఉండాలని, ఉచితంగా గొర్రెలకు నట్టల మందులు, చిటుక రోగం,పుర్రురోగం,అమ్మతల్లి మొదలైన అన్ని రోగాలకు టీకాలు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాదం బోయిన నడిపి మల్లయ్య,బొంగు రాములు, బూషరామ లింగయ్య, సోమ నర్సయ్య,సంగి బిక్షపతి,సొప్పరి సాయిలు పాల్గొన్నారు.

# జన ప్రతిధ్వని వేదిక (ఎన్జీఓ) మీడియా సెల్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షునిగా గంగాధర్ నియామకం....!



**జగిత్యాల జిల్లా బ్యూరో క్రైమ్ మిర్రర్:** జన ప్రతిధ్వని వేదిక (ఎన్జీఓ) స్వచ్ఛంద సంస్థ అనుబంధ కమిటీలోని మీడియా సెల్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షునిగా గంగాధర్ నియామకం అయ్యారు. సోమవారం రోజున సంస్థ రాష్ట్ర అధ్యక్షులు బాస మహేష్ మీడియా సెల్ ఉమ్మడి కరీంనగర్ అధ్యక్షునిగా దోమలకుంట గ్రామానికి చెందిన తోట్ల గంగాధర్ ను నియమిస్తూ నియామక పత్రం జారీ చేశారు. వీరి నియామకం వెంటనే అమలులోకి వస్తుందని మహేష్ నియామక పత్రంలో పేర్కొన్నారు. ఈ నియామకం సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ..తనపై నమ్మకంతో పెట్టిన బాధ్యతకు న్యాయం చేయుటకు రాష్ట్రములో జరుగుతున్న అన్యాయాల పై ఎప్పటికప్పుడు చట్టపరమైన సలహాలు సూచనలు తీసుకుంటూ బాధితులకు అండగా నిలవడంతో పాటు రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జన ప్రతిధ్వని వేదక (ఎన్జీఓ) స్వచ్ఛంద సంస్థ బలోపేతానికి ఆశయాల సాధనకు ఎల్లవేళలా కృషి చేస్తానని గంగాధర్ తెలిపారు.

# తహశీల్దార్ కృష్ణా నాయక్ కు వినతి పత్రం అందజేత




**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిన్నకాపర్తి లో పేదల ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమికి సర్వే చేసి, హద్దులు నిర్ణయించి పట్టాలు పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు డిమాండ్ చేశారు. చిట్యాల మండల రెవెన్యూ తహశీల్దార్ కృష్ణా నాయక్ ను సోమవారం నాడు సిపిఎం బృందం తో కలిసి వారు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న కాపర్తి గ్రామంలో పదిహేను ఎకరాల పైగా భూమిని ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వం కొనుగోలు చేసి ఏండ్లు గడుస్తున్నా పట్టాలు పంపిణీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఉన్న భూమిని ఇతరులు కబ్జాలకు గురి చేస్తున్నారని, వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమికి సర్వేయర్ ద్వారా సర్వే చేసి హద్దులు నిర్ణయించి,పేద కుటుంబాలకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేసి ఆదుకోవాలని కోరారు.ఈ కార్య క్రమంలో సిపిఎం మండల నాయకులు కోనేటి రాములు, రూపని ఇద్దయ్య, శిరసు హన్మయ్య,మామిళ్ళ చిన్న వెంకటయ్య, గుర్జ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## పెద్ద కాపర్తి ఆలయాన్ని సందర్శించిన ఎండోమెంట్ అధికారి

- పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల క్రైమ్ మిర్రర్ :** చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామంలో శ్రీ భూ సమేత తిరుమల స్వామి దేవస్థానం అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం పిలుపు మేరకు ఎండోమెంట్ ప్రభుత్వ సలహాదారుడు మరియు ఆర్కిటెక్చర్ ప్లానింగ్ అధికారి గుడి నిర్మాణానికి సంబంధించిన విషయాలు రహదారులు గ్రీనరీ విషయాల మీద చర్చ జరిపి నిర్మాణానికి అయ్యే ఖర్చు అంచనా ప్రకారం త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ వెంకటేశం, చల్ల ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మీ నరసింహ, జడల చిన్న మల్లయ్య, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు రఘు మా రెడ్డి, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు అంతటి వెంకటేశం మర్రి జలంధర్ రెడ్డి ,తేలుసూరి సైదులు ,అద్దెనలింగారెడ్డి, సత్తిరెడ్డి ఆవుల సుందర్ ఏర్పుల నరసింహ కురు యాదయ్య సాగర్ల నాగరాజు గోలి గణేష్ దేశ బోయిన మల్లేష్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఫోటో లేకుండానే కార్యాలయ సేవలు




**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండలం కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటో లేకుండానే కార్యాలయ సేవలు కొనసాగుతున్నాయి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటో పెట్టాలని ఆదేశాలున్న అందుకు విరుద్ధంగా గుండాల మండల తహసిల్దార్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు దాటుతున్న నేటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటో లేకపోవడం శోచనీయం మండల మెజిస్ట్రేట్ కార్యాలయంలో ముఖ్యమంత్రి ఫోటో పెట్టకపోవడంతో గుసగుస గుప్పు అంటున్నాయి, కార్యాలయంలో తహసిల్దార్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న తహసిల్దార్ పేరుతో కూడిన బోర్డును ఏర్పాటు చేయకపోవడం గమనార్హం.




# డిగ్రీ అడ్మిషన్లు తక్షణమే ప్రారంభించాలి


- విద్యా సంవత్సరం మొదలు అయినా ప్రారంభం కానీ డిగ్రీ అడ్మిషన్లు నోటిఫికేషన్??
- ఉన్నత విద్యశాఖ, ఉన్నత విద్యా మండలి మధ్య కోల్డ్ వార్ను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆపాలి
- ప్రభుత్వం పాలన ఏడాది పూర్తి అయిన ఇప్పటికీ రాష్ట్రంలో 8 యూనివర్సిటీలలో ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్??
- డిగ్రీలో డబుల్ మేజర్ విధానాన్ని కొనసాగించాలి
- ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి

**అనంతపురం అర్బన్,(క్రైమ్ మిర్రర్):** అనంతపురం నగరంలో నీలం రాజశేఖర్ రెడ్డి భవనం నందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళాయి స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుల్లాయి స్వామి మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం అయినప్పటికీ ఇంతవరకు డిగ్రీ అడ్మిషన్ల నోటిఫికేషన్ ప్రారంభం కాలేదని మండిపడ్డారు. ఇంటర్ ఎగ్జామ్స్ పూర్తి అయ్యి డిగ్రీ చేరాలని విద్యార్థులు ఆశతో ఉన్నప్పటికీ ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించలేదని పేర్కొన్నారు. ఉన్నత విద్యా మండలి లో ఇద్దరి మధ్య జరుగుతున్న కోల్డ్ వార్ వల్ల విద్యార్థి జీవితాలు నష్టపోతున్నారని పేర్కొన్నారు తక్షణమే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఉన్నత విద్యా మండలి చైర్మన్ మధు మూర్తి, ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్ మధ్య జరుగుతున్న కోల్డ్ వార్ వల్ల అడ్మిషన్లు నిలిచిపోవడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది యూనివర్సిటీలకే నేటికి ఇన్చార్జి పరిపాలనే కొనసాగిస్తున్నారని మండిపడ్డారు ఎన్ డి ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినప్పటికీ తమ పార్టీలో ఉన్నటువంటి నాయకులకు నామినేటెడ్ మరియు డైరెక్టర్లు చైర్మన్ ల పదవులు వస్తున్నాయి కానీ నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్తును తీర్చిదిద్దేటువంటి యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్ నియమించడంలో రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిందని పేర్కొన్నారు.. చాలా విశ్వవిద్యాలయాల్లో వీసీల మొదలుకొని అనేక కీలక స్థానాలలో ఇన్చార్జిలే కొనసాగడం వల్ల పాలనపై తీవ్ర ప్రభావం పడుతుందని మండిపడ్డారు. ఇన్చార్జిలు వీసీలు నియమించిన తర్వాత ఆరు నెలల్లో రెగ్యులర్ విసిలను నియమించాలి కానీ ఉన్నత విద్యలో ఇద్దరి మధ్య జరుగుతున్న వార్ వల్ల నేటికీ వైస్ ఛాన్సులర్ల నియమించడం కూడా వెనకడుగులో ఉన్నారని తెలిపారు.. రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి ఉన్నత విద్యాశాఖ పైన దృష్టి పెట్టి ఉన్నత విద్యాశాఖలో జరుగుతున్న వారం తక్షణమే ఆపి డిగ్రీ అడ్మిషన్ల నోటిఫికేషన్లను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా ఉన్నత




విద్యలో ఏ కోర్సులు ఉండాలా లేదా అన్న నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత ఉన్నత విద్యా మండలి సంస్థపై ఉంటుందన్నారు,కానీ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, కమిషనర్ వీరిద్దరూ అధికారులు డైరెక్టుగా విద్యాసంస్థలకు వెళ్లి విద్యార్థులను ఎంక్వయిరీ చేశారు. డిగ్రీ విద్యా సంవత్సరం ప్రారంభమైతే ఎవరిని మీరు ఎంక్వయిరీ చేశారని ప్రశ్నించారు.ఇంకా హైయర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ఎందుకని పేర్కొన్నారు..ఇద్దరు వ్యక్తులకు సరిపోవడం వల్ల ఉన్నత విద్యలో చాలా సంఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. డిగ్రీలో డబ్బులు మేజర్ విధానం విద్యార్థులు తమకు ఇష్టమైనటువంటి కోర్స్ వైపు వెళ్లే అవకాశం ఉంటుందన్నారు కేవలం సింగిల్ మేజర్ విధానాన్ని ఏర్పాటు చేయడం వల్ల చాలామంది విద్యార్థులు నష్టపోతారని పేర్కొన్నారు ఇప్పటికే కొన్ని జిల్లాలలో సర్వేలు చేసినప్పటికీ మెజారిటీ అభిప్రాయం డబుల్ మేజర్ విధానాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు కానీ ఉన్నత విద్యలో కొంతమంది అవగాహన లోపం వలన సింగిల్ మేజర్ విధానాన్ని కొనసాగించాలని చూస్తున్నారని తక్షణమే విద్యార్థులకు లాభం చేకూరేటువంటి డబుల్ మేజర్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.. డిగ్రీ అడ్మిషన్లను తక్షణమే ప్రారంభించాలని పేర్కొన్నారు లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తారని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అనంతపురం నగర అధ్యక్షులు మంజునాథ్, జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, సహాయ కార్యదర్శి చందు,పవన్, విజయ్, చిన్న కార్తీక్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు

బడంగ్‌పేట్ మున్సిపాలిటీ లోని బాలాపూర్ లో సాయి నగర్ ఆషాడ మాసం బోనాల ఉత్సవం పోస్టర్ ని ఆవిష్కరించిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే టీపీసీసీ సెక్రటరీ యేలిమేటి అమరేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బాను ప్రసాద్, సన్నీ, రాజు తధితరులు పాల్గొన్నారు.(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)





బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ అల్మాస్ గూడ మధుర నగర్ లో నివాసం ఉండే పెరుమాళ్ళ నర్సింహారెడ్డి మృతి చెందడంతో మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి, నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి తదితరులు(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)




## ఎంఈఓకు వినతిపత్రం అందజేత

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని,ప్రైవేట్ పాఠశాలలో ఫీజులు తగ్గించాలని, సిబిఎస్సి పాఠ్యాంశాలు బోధించకుండా తప్పుడు ప్రచారాలు చేసుకుంటూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో మునుగోడు మండల విద్యాధికారి టి మల్లేశంకు వినతిపత్రం అందజేశారు..అధ్యక్షుడు గోపగోని ఉదయ్, శివ పవన్ పాల్గొన్నారు.

## విద్యార్థులను ఆదర్శ పౌరులుగా దిద్దడంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర : పారిజాత నర్సింహారెడ్డి




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని బడంగ్ పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయులుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన బుస్సు వెంకటనారాయణ రెడ్డి ఉద్యోగ విరమణ సన్మాన మహొత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా ఉద్యోగ విరమణ చేపడుతున్న నారాయణ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. నేటి బాలలే రేపటి పౌరులు అని నానుడి ఉండేది అటువంటి బాలలను రేపటి తరాలకు ఆదర్శప్రాయంగా ఉండేందుకు వారికి విద్యా బుద్దులతో పాటు క్రమ శిక్షణ నేర్పడంలో అందరి కన్నా ఉపాధ్యాయులుగా పాత్ర కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, బొల్లపల్లి కుమార్, ఉపాధ్యాయులు జగదీశ్వర్ రెడ్డి, వెంకట రమణ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రాజశేఖర్, సంగీత, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువుగట్టులో డిసిసిబి చైర్మన్ కుంభ శ్రీనివాస్ రెడ్డి పూజలు



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గా సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి చెరువుగట్టులోని పార్వతి జడల రామలింగేశ్వర స్వామి నీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు అందించి, తీర్థప్రసాదాలు అందజేశారు.. డైరెక్టర్లు సీఈవోలు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేర పరిశోధనలో సీసీ కెమెరాలు కీలకం..

- నవాబ్ పేట్ పోలీసుల పనితీరు బాగుందని ఎస్పీ కితాబు ..
- ప్రతీ నెలలో రెండు పోలీస్ స్టేషన్ తనిఖీ చేస్తాం...
- సాధారణ తనిఖీలో భాగంగా నవాబ్ పేట పోలీస్ స్టేషన్ ఎస్పీ పరిశీలన...
- పాత నేరస్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి..!
- వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి...!





**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** నేరాల దర్యాప్తు,పరిశోధనలలో సీసీ కెమెరాలు కీలకంగా మారాయని,అందుకే ప్రతి ఒక్క దుకాణదారుడు,ఇంటి యాజమని సీసీ కెమెరాలు వాటిని ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ నారాయణ రెడ్డి అన్నారు.సోమవారం నవాబ్ పేట్ మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి,సీఐ వెంకట్ తో కలిసి ఎస్పీ నారాయణ రెడ్డి సాధారణ తనిఖీలో భాగంగా స్టేషన్‌లో రికార్డులను పరిశీలించడంతో పాటు సిబ్బంది పనితీరు,కేసుల పురోగతి వివరాలను ఎస్ఐ అరుణ్ కుమార్ ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ విధి నిర్వాహణలో ఉన్న ప్రతీ పోలీసు అధికారి పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.వారి నుంచి వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు రిజిస్టర్‌లో నమోదు చేసి ఫాలోఅప్ చేయాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో నిఘా పటిష్ఠంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.రేషన్ బియ్యం,ఇసుక,గంజాయి,డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల విక్రయాలపై ప్రత్యేక నిఘాతో కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.సమాజంలో వ్యక్తికి ఫోన్ ఎంత ముఖ్యమో ఇంటికి సీసీ కెమెరా కూడా అంతే ముఖ్యమన్నారు.ప్రతి నెలలో రెండు ఠాణాలు తనిఖీ చేయడం జరుగుతుందని చెప్పారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు జరిగే చోటును ప్రత్యేక స్థానంగా గుర్తించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.గతంలో నేరాలకు పాల్పడిన వారిపై నిఘా పెట్టాలని,80శాంతం పాత నేరస్తులే దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉంది అని చెప్పారు.ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున భూతగాదాలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదులను రెవెన్యూ అధికారుల సూచనల మేరకు కోర్టుల ద్వారా పరిష్కారించుకోవాలని చెప్పారు.నేరాల నియంత్రణలో,నేరస్తులను గుర్తించడంతో సీసీ కెమెరాలు కీలకం కాబ్బటి ప్రతీ ఒక్కరు తమ దుకాణాలకు,ఇంటింటికి సీసీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.ఎస్సై అరుణ్ కుమార్,స్టేషన్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి వీలైనంత త్వరితగతిన కేసులను పరిష్కరించడంలో సాధిస్తున్న పురోగతి ఎంతో బాగుందని అభినందించారు. అంతకుముందు ఎస్పీకి పోలీసు సిబ్బంది గౌరవవందనం చేసి ఎస్సై అరుణ్ కుమార్ పూల మొక్కలతో ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి,సీఐ వెంకట్,ఎస్సై అరుణ్ కుమార్,ఏఎస్సై మురళీధర్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గౌరారం పాఠశాలను తనిఖీ చేసిన మండల విద్యాధికారి

**పిట్లం క్రైమ్ మిర్రర్:** పిట్లం మండల విద్యాశాఖ అధికారి దేవి సింగ్ సోమవారం గౌరారం ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు.పాఠశాలలో నిర్వహిస్తున్న బేస్ లైన్ టెస్ట్ ను పరిశీలించారు.తరగతి గదిలోకి వెళ్ళి పిల్లల కనీస అభ్యాసన స్థాయి పరిశీలించారు.బేస్ లైన్ టెస్ట్ వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్,సిబ్బంది ఎల్లయ్య, ధనుంజయ్, కృష్ణ రెడ్డి,సంధ్య, సంధ్యరాణి, సిఆర్పి గోపాల్ పాల్గొన్నారు.



## రైతు వేదిక మరమ్మత్తులకు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

- తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు బంగారు దీపక్...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్)** సోమవారం నిర్వహించే ప్రజావాణిలో భీమరం మండలం వెంకట్రావుపేట గ్రామంలోని అప్పటి ప్రభుత్వం నిర్మించిన రైతు వేదిక గత రెండు సంవత్సరాల క్రితం ఈదురు గాలులు అధిక వర్షాల వలన రైతు వేదిక పైకప్పు కొంత భాగం గాలికి ఎగిరిపోయింది అందువలన అందులో పూర్తిగా టైల్స్ మరియు తలుపులు పూర్తిగా చెడిపోయాయి. మరమత్తులకు రెండు లక్షల రూపాయల వరకు ఖర్చు కావడం జరుగుతుంది. దినదినము రైతు వేదిక శిథిల అవస్థకు చేరుకునే అవకాశం ఉంది కాబట్టి జిల్లా కలెక్టర్ గారు ఈ యొక్క ఫిర్యాదు పై స్పందించి తొందరగా ఆ యొక్క రైతు వేదిక మరమ్మత్తులు చేయగలరని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు బంగారు దీపక్ కోరడం జరిగింది దీనికి కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించారు.







# పేదవాడికి అండ సిపిఐ ఎర్ర జెండా

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండల కేంద్రంలో సిపిఐ 13వ మండల మహాసభ మండల కేంద్రంలోని వాసవి గార్డెన్లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా సిపిఐ కార్యదర్శి గోదా శ్రీరాములు జిల్లా రైతు సంఘం కార్యదర్శి కొల్లు రాజయ్యలు హాజరై అమరవీరుల స్థూపం వద్ద జెండా ను ఆవిష్కరణ గావించి అనంతరం ర్యాలీగా సమావేశ మంది వానికి చేరుకొని జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు బడుగు బలహీన వర్గాల పేదవారికి కార్మిక ఘర్షణకు హక్కుల సాధన కోసం పోరాటం చేసిన ఏకైక పార్టీ సిపిఐ అని గోద శ్రీరాములు అన్నారు నేడు జరుగుతున్న ఈ మండల సమావేశంలో ఉన్న పార్టీ కార్యకర్తలు పార్టీకి అనుసంధానంగా పార్టీ మేలు కోరి పనిచేస్తున్న వారేనని ఇలాంటివారు ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ బతికి ఉంటుందని అన్నారు ప్రతివాడికి ఎలాంటి ఆపద వచ్చినా నేనున్నానంటూ వచ్చే ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు ఈ ప్రాంతంలో దేవాదుల కాలువ పనులు పూర్తిచేసి ప్రతి ఎకరాకు నీళ్లు ఇచ్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని మధ్యలో పెండింగ్లో ఉన్న రఘునాథ్ పెళ్లి వద్ద ఉన్న దేవ దుల కాలువ పనులు పూర్తిచేసి గుండాల మండలానికి నీళ్లు ఇవ్వవలసిన బాధ్యత



ప్రభుత్వంపై ఉందని అన్నారు ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పెన్షన్లు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని అన్నారు పార్టీలకు కచ్చితంగా రాజకీయాలు తావు లేకుండా కచ్చితంగా బీదవాడిని గుర్తించి వారికి ఇల్లు ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి వై దామోదర్ రెడ్డి బి సత్యనారాయణ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే కృష్ణ బి జంగమ్మ కే రాజయ్య సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆది సాయన్న సమావేశ అధ్యక్షులు గుర్రం మోహన్ రెడ్డి సిపిఐ మండల నూతన కార్యదర్శిగా అనంతుల రామచంద్రయ్య కొమురయ్య సత్యనారాయణ చారి వెంకన్న అత్తర్ పాషా దయాకర్ రెడ్డి బి శీను తదితరులు పాల్గొన్నారు.

## తాజ్ పూర్ పాఠశాల లో ఉప్యాయుడు మాటూరి రాజు కి ఘనంగా పదవి విరమణ సన్మానోత్సవం

**- ముఖ్యఅతిథిలుగా గ్రంథాల చైర్మన్ అవెజ్**

**మండల ఎంఈఓనాగవర్ధన్ సామాజిక వేత్త డా. ర్యాకల శ్రీనివాస్**

**భువనగిరి క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న మాటూరి రాజు పదవి విరమణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా యాదాద్రి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ మరియు విద్యాధికారి ఎం ఈ ఓ నాగవర్ధన్ రెడ్డి, డా. ర్యాకల శ్రీనివాస్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల శాశ్వత దాత డా. ర్యాకల శ్రీనివాస్ పాఠశాల చదువుతున్న విద్యార్థులకు



సొంత నిధులతో నోట్ పుస్తకాలు, పెన్, పెన్సిల్స్, రబ్బర్స్ మరియు కాంపస్ బాక్సులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా రాజు తన బోధనను పాఠశాల విద్యార్థులకు అందిస్తూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నారని, వారు ఎంతో మంది విద్యార్థులను గొప్ప వ్యక్తులుగా తీర్చిదిద్దారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, పార్టీలకతీతంగా నాయకులు పలువురు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల శాంతియుత దీక్ష విజయవంతం

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఖమ్మం జిల్లా కేంద్రం లో కొత్త బస్టాండ్ ఎదురుగ సోమవారం నాడు ఒక్కరోజు శాంతియుత దీక్ష ను నిర్వహించడం జరిగింది . ఈ దీక్ష కార్యక్రమాన్ని సీనియర్ ఉద్యమకారుడు అర్వపల్లి విద్యాసాగర్ , సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగు నరసింహారావు లు దీక్ష లో కూర్చున్న ఉద్యమకారులకు పూల దండలు వేసి ప్రారంభించారు . ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా" కే.వి.కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు కొన్ని హామీలను తమ మానిఫెస్టో లో ఆరు గ్యారంటీల పథకం లో ఆరో గ్యారంటీ గా ప్రతి తెలంగాణ ఉద్యమ కారుడి కి 250 చ: గ: స్థలాన్ని , గృహ నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలను, అమరవీరుల కుటుంబాలకి 25,000 రూపాయల పెన్షన్ సౌకర్యం నీ ఇస్తామని పొందుపరచడం జరిగినది కానీ అమలు చేయలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల జీవితాలు తెలంగాణ ఉద్యమం వల్ల సర్వనాశనం అయ్యాయి . ఇక నైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేస్తారా లేదా రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో మా ఉద్యమకారుల తడాకా ఏంటో చూపించమంటారా అని హెచ్చరించారు . ఈ దీక్షకి సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగు నరసింహారావు , ఏ.ఐ.ఎస్.ఆఫ్ రాష్ట్ర కార్యదర్శి ఇటిక్యాల రామకృష్ణ సంఘీభావాన్ని ప్రకటించారు . ఈ దీక్ష కార్యక్రమాన్ని పొలిటికల్ జేఏసీ మాజీ ఖమ్మం జిల్లా కన్వీనర్ కూరపాటి రంగరాజు నిమ్మరసం ఇచ్చి విరమించారు. ఈ



కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఖమ్మం ఉమ్మడి జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య, అర్వపల్లి విద్యాసాగర్, బచ్చుల పద్మా చారి, జడల వెంకటేశ్వరావు, గుండ్లపల్లి శేషగిరి, లింగనబోయిన సతీష్, మట్టా దుర్గా ప్రసాద్ రెడ్డి, జ్వాల నరసింహ రావు, షేక్ అబ్బాస్, కొండ్రు రజనీకాంత్, ఎస్.డి. బురాన్, ఆసిఫ్, షేక్ నాగులు మీరా, భూక్యా శ్రీనివాస్ నాయక్, పాలకుర్తి కృష్ణ, భట్టు రాజేందర్ నాయక్, పెళ్లూరు విజయ్ కుమార్, రాచమల్ల ఉమయదవ్, రెడ్డబోయిన వరలక్ష్మి, కొరివి ధనలక్ష్మి, రమాదేవి, మేరీ, గ్లోరి, అల్లిక సంతోష్ యాదవ్, గాలి రాము గౌడ్, ఇనుపనూరి శ్రీను, దొడ్డ శ్రీనివాస్ రెడ్డి, కామని అనంత లక్ష్మి, ధనలక్ష్మి, స్వరూప రెడ్డి, పద్మ, యక లక్ష్మీ, అమరుడు వేణు గోపాల్ తండ్రి బాబు , షకీల్, వి.సుందరావు, అంకాలు, రవి , సైదా, మంద వెంకటేశ్వర్లు, గాయకుడు రాము, తదితరులు పాల్గొన్నారు .



## గౌరారం పాఠశాలను తనిఖీ చేసిన మండల విద్యాధికారి

**పిట్లం క్రైమ్ మిర్రర్:** పిట్లం మండల విద్యాశాఖ అధికారి దేవి సింగ్ సోమవారం గౌరారం ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న బేస్ లైన్ టెస్ట్ ను పరిశీలించారు. తరగతి గదిలోకి వెళ్ళి పిల్లల కనీస అభ్యాసన స్థాయి పరిశీలించారు. బేస్ లైన్ టెస్ట్ వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్, సిబ్బంది ఎల్లయ్య, ధనుంజయ్, కృష్ణ రెడ్డి, సంధ్య, సంధ్యరాణి, సిఆర్పి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల పరిధిలోని జక్కలవారిగూడెం మునుగోడు మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్లకు చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ధోటి నారాయణ గ్రామ కార్యదర్శులతో, కాంగ్రెస్ నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు..అర్హులకు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు.. ఎంపీడీవో విజయభాస్కర్ , హౌసింగ్ ఏఈ అనిల్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జీవనపల్లి సైదులు, జక్కలవారిగూడెం మాజీ సర్పంచ్ జక్కల శ్రీను,డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి,,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి,,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి అన్వర్,ఆరేళ్ల సైదులు,,మల్లయ్య,అంజయ్య, మహేష్ పాల్గొన్నారు..

## పాల సంఘం చైర్మన్ గా గోపాల్ దాస్ ముత్తమ్మ ఎన్నికయ్యారు

**గుండాల క్రైమ్ మిర్రర్ : యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండలంలోని మాసాన్ పల్లి పాల సంఘం చైర్మన్ గా గోపాల్దాస్ ముత్తమ్మ రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా యేలిపెద్ది విజయ,చిర్ర లక్ష్మీ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ ముత్తమ్మ మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు ఆలస్ సంఘం అభివృద్ధికి తన వంతు చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# మహా న్యూస్ ఛానల్ పై దాడి చేసిన రాజకీయ ముసుగులో గూండాలను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి:టీడబ్ల్యూజెఎఫ్ కామారెడ్డి

**కామారెడ్డి క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో శనివారం నాడు మహా న్యూస్ ఛానల్ పై దాడి చేసిన రాజకీయ ముసుగులో ఉన్న గూండాల నాయకులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలనీ కోరుతూ సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు మునిసిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు.నల్ల బ్యాడ్జిలను ధరించి అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు ప్రవీణ్ గౌడ్,కృష్ణచారిలు మాట్లాడుతూ....దేశంలో చాలా రాష్ట్రాల్లో ఏదో ఒకచోట ప్రతి రోజు జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నాయని, జర్నలిస్టుల రక్షణకై ప్రత్యేక చట్టాలను రూపొందించి అమలు చేయాలన్నారు.జర్నలిస్టులపై దాడి చేసిన వారు రాజకీయ నాయకులైనా మరి ఇంకెవరైనా ఉపేక్షించక వారిని గుర్తించి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు.కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో చర్చించి ప్రత్యేక చట్టాలను రూపొందించాలని,ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో గాని దేశంలో గాని పునరావృతం కాకుండా ప్రభుత్వాలు కృషి చేయాలని,లేనిచో టీడబ్ల్యూజెఎఫ్ జర్నలిస్టుల యూనియన్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్,కార్యదర్శి కరుణాకర్,జాతీయ కౌన్సిల్ సభ్యుడు కృష్ణ చారి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కృష్ణమూర్తి, మోహన్,ఉపాధ్యక్షులు జమల్పూర్ లక్ష్మణ్,ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ దశరథ్, బంగారి, శివకుమార్, శ్రీకాంత్, భాస్కర్, సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.



# జూదం ఆడుతున్న 13 మంది వ్యక్తుల అరెస్టు



**క్రైమ్ మిర్రర్ శంషాబాద్:** గుట్టు చప్పుడు కాకుండా మామిడి తోటలో జూదం ఆడుతున్న 13 మంది వ్యక్తులను అరెస్ట్ చేసిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. శంషాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపే వివరాలు ప్రకారం. పోలీసులకు వచ్చిన స్వసనీయ సమాచారం మేరకు. ఊట్పల్లి శివారులలోని సదరన్ వెంచర్ల సమీపంలో ఉన్న మామిడి తోటలో పలువురు వ్యక్తులు జూదం ఆడుతున్నట్లు సమాచారం రావడంతో. దాడి చేయగా 13 మంది వ్యక్తులు ఒకచోట కలిసి మూడు కార్డుల పేకాట ముక్కలను స్వాధీనపరుచుకున్నట్లు వారి వద్ద నుండి.65,890 వేల రూపాయలను బైకులను పలు ఫోన్లను సీజ్ చేసినట్లు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్టు ఆయన తెలిపారు

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని బిక్కుమళ్ళ గ్రామానికి చెందిన గజంత్రి గణేష్ (23) ప్రమాదవశాత్తు మృతి చెందారు.అత్యంత పిన్న వయస్సులో తండ్రిని కోల్పోయి,నిత్యం అనారోగ్యం తో బాధపడుతూ ఉంటున్న అమ్మకి ఆసరాగా ఉంటూ కుటుంబ భారాన్ని మోస్తున్న కొడుకు మృతి చెందటంతో కుటుంబం పడుతున్న ఇబ్బందులను తెలుసుకొన్న ప్రాథమిక పాఠశాల ఎర్రపహాడు ఉపాధ్యాయుడు సామ నవేందర్ రెడ్డి చలించి, 50 కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమం లో కనకం రవీందర్, కొమ్మనబోయిన అశోక్ గ్రామస్థులు కారంపూడి వీరాస్వామి, శోభ, సుజాత, శ్రీను మరియు బిక్కుమ్మ పాల్గొన్నారు.

# అది ప్రభుత్వ భూమి సుల్తాన్ పల్లి భూ వివాదం సీసీఎల్ఏ కీలక ఆదేశాలు

**క్రైమ్ మిర్రర్ శంషాబాద్:** అది ప్రభుత్వ భూమి అని సుల్తాన్పల్లి భూవివాదం పై కీలక ఆదేశాలు జారీ చేసినట్లు సుల్తాన్పల్లి గ్రామ మాజీ సర్పంచ్ యాటకారి సిద్దేశ్వర తెలిపారు. గ్రామ పరిధిలో ఉన్న సర్వే నెంబర్ 129 (16-24) %o% 142 (8-26) ఉన్న భూమి అంత ప్రభుత్వ భూమి అని సీసీఎల్ఏ స్థానిక ఎమ్మార్వో పాటు ఆర్డిఓ ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు ఈ భూవివాదంపై విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. సర్వే నెంబర్ 129 (16-24) %o% 142 (8-26) భూమిని కొంతమంది వ్యక్తులు. ఆక్రమించుకొని నకిలీ పత్రాలతో ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించి రికార్డులలో ధరణిలో తమ పేర్లను ఎక్కించుకోవడం జరిగిందని ఈ భూవివాదంపై న్యాయస్థానంతోపాటు అప్పటి ప్రభుత్వంతో ఫిర్యాదు చేయడంతో చేయడంతో ఎట్టకేలకు ప్రభుత్వం స్పందించి. అది ప్రభుత్వ భూమి అని నిర్ధారించిందని తెలిపారు. 2007 సంవత్సరంలో ఖమ్మంలో ఉన్న 80 మందికి ఇందిరమ్మ పట్టాలు ఇవ్వడం జరిగిందని ఆయన సదరు వ్యక్తులను నకిలీ పత్రాలు సృష్టించి ప్రభుత్వ భూమిని కాజేసేందుకు యత్నించినట్లు తెలిపారు. అనేకమైన అష్ట నష్టాలను భరించి కేసులను ఎదుర్కొని ప్రజలకు న్యాయం చేయడం జరిగిందని. సదరు వ్యక్తులకు ఈ నిర్ణయం చెంపపెట్టు లాంటిదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో ఉన్న నిరుపేదలకు ప్లాట్ల రూపంలో భూమిని కేటాయించాలని కోరారు శంషాబాద్ ఎమ్మార్వో స్పందించి గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు




# సిసి రోడ్ పనులకు ప్రారంభోత్సవం చేసిన మాజీ కార్పొరేటర్ ధరంకార్ జ్యోతి కిషోర్



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 44వ డివిజన్ న్యూ సర్వోదయ నగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులకు గతంలో మంజూరైన పది లక్షల నిధులతో చేపట్టే సీసీ రోడ్డు పనులకు కాలినివాసులతో కలిసి ప్రారంభోత్సవం చేసిన మీర్పేట్ కార్పొరేషన్ 44వ డివిజన్ మాజీ కార్పొరేటర్ జ్యోతి కిషోర్. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ 44వ డివిజన్ ప్రజల సహకారంతో డివిజన్లో పలు అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని పదవి ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటామని డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూ సర్వోదయ నగర్ హౌస్ ఓనర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు విజయకుమార్, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, జనరల్ సెక్రెటరీ రాధాకృష్ణ, ట్రెజరర్ శేషగిరిరావు, ప్రతాప్ రాయ్, వెంకటాచారి, భరత్, నారాయణరావు, వెంకటాచారి, సదానంద రెడ్డి, రామచందర్ గౌడ్, సుబ్రహ్మణ్యం, శివానందం తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన కమిషనర్ కు ఘన సన్మానం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా విధులు నిర్వహించిన రెడ్డిపల్లి జ్ఞానేశ్వర్ సోమవారం నాడు పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా పదవి విరమణ కార్యక్రమాన్ని మీర్పేట్ లోని సామ యాదిరెడ్డి గార్డెన్లో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, తెలంగాణ రాష్ట్ర టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్ల నరసింహారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జ్ఞానేశ్వర్ దంపతులను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి, జ్ఞాపికను ప్రదానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే కమిషనర్ సేవలను కొనియాడుతూ జ్ఞానేశ్వర్ పరిపాలనలో మున్సిపల్ సేవలు మెరుగుపడినట్టు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మున్సిపల్ కమిషనర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.






# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్ పల్లి మండలం రావులపల్లి గ్రామంలో రెండుకోట్ల యాభై లక్షల నిధులతో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు మరియు సంకేపల్లి గ్రామంలో రూపాయలు యాభై ఐదు లక్షల నిధులతో నూతన సీసీ రోడ్లనిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నిత్యం చేవెళ్ల నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం, నూతన ఆవిష్కరణలు, అభివృద్ధి కార్యక్రమాల పై ముందుకు వెళ్తామన్నారు. ఈ రోడ్ల పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్మించి, త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మాజీప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మన దేశ అంతర్గత వ్యవహారాల్లో ట్రంప్ జోక్యం చేసుకుంటే మోడీ ఇప్పటివరకు ఎందుకు స్పందించలేదు

- సిబిఐ విచారణ పేరుతో కేసీఆర్ కుటుంబాన్నిసేవ్ చేయాలని కిషన్ రెడ్డి చూస్తుండు
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం




**కూకట్ పల్లి, జూన్ 30 (క్రైమ్ మిర్రర్) :** మన దేశ అంతర్గత వ్యవహారాల్లో ట్రంప్ జోక్యం చేసుకుంటే తమ దేశం గురించి నీకేందుకు..? నీకేంసంబంధం .. అని అడగలేదు మోడీ ఇప్పటివరకు ఎందుకు అడగలేదని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. సోమవారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా తెలంగాణాలో పర్యటించి అనేకమైన దుర్మార్గమైన మాటలు మాట్లాడుతున్నారు. ఢిల్లీ కాంగ్రెస్ కు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏటీఎం లాగ మారిందని హోమ్ మంత్రి అమిత్ షా అంటుండు, కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఎటిఎం లాగ మారిందని అమిత్ షా అన్నడు, నేను సూటిగా ప్రశ్నిస్తున్నాను రేవంత్ రెడ్డి ఆనాడు ప్రతిపక్ష నాయకుడిగా, పీసీసీ అధ్యక్షునిగా అనేక పర్యాయాలు ఇదే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ని ఈ రాష్ట్రంలో అవినీతి పాలనా జరుగుతుందని, రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. కెసిఆర్ కుటుంబం వీరి మీద సిబిఐ ఎంక్వయిరీ వేయ్యండి నేను ఆధారాలు ఇస్తానని ఈ నాటి ముఖ్య మంత్రి, ఆనాటి పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అనేక పర్యాయాలు కిషన్ రెడ్డి కి చెబితే సిబిఐ ఎంక్వయిరీ కాదు కనీసం కేసు కూడా పెట్టలేదు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కు క్యాబినెట్ అప్రూవల్ ఉంది అని సిగ్గు లేకుండా ఈటెల రాజేందర్ అంటుండు. రేవంత్ రెడ్డి 18నెలల పాలనపై సిబిఐ విచారణ చేయాలని కేటిఆర్ అంటుండు. మరి పది ఏండ్లలో తెలంగాణ ను దోచుకుంది మీరు కాదా కేటిఆర్, ఫోన్ ట్యాపింగ్ కాదు సార్%%ఇది గులాబీ దొంగల గూడు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, డెవలపర్లు ఎవ్వరినీ వదలేదు ఈ గులాబీ ముఠా ట్యాపింగ్ చేసి బ్లాక్‌మెయిల్ చేసి కోట్లు వసూలు చేసిన డీల్ మాఫియా, ఫోన్ ట్యాపింగ్ చేసి వేల కుటుంబాల ఉసురు పోసుకున్న వ్యక్తులు కల్వకుంటుంబం. కేంద్ర మంత్రి కిషన్ కిషన్ రెడ్డి, కేటిఆర్ మాట వింటాడు ఫోన్ ట్యాపింగ్ కేసు సిబిఐ కి ఇవ్వాలని కిషన్ రెడ్డి అంటుండు. మరీ కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి పై సిబిఐ విచారణ జరపాలని పీసీసి అధ్యక్షుడు గా ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి అడిగితే కిషన్ రెడ్డి ఎందుకు స్పందించలేదు అని ప్రశ్నించారు. సిబిఐ విచారణ పేరుతో కేసీఆర్ కుటుంబాన్నిసేవ్ చేయాలని కిషన్ రెడ్డి చూస్తుండు. తెలంగాణ లో రాబోయేది మా ప్రభుత్వం అంటుండు అమిత్ షా ఏవిధంగా మీ ప్రభుత్వం వస్తుందో అమిత్ షా చెప్పాలి అని అన్నారు. మన్ కి బాత్ పేరుతో మీరు మాట్లాడుతారు కానీ ప్రజల బాధలు వినరు. 13 ఏండ్లలో దేశంలో బీజేపీ పాలన అప్రకటిత ఎమర్జెన్సీ ని తలపిస్తుంది అన్నారు. దేశంలో ప్రభుత్వ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నాడని ఆరోపించారు. నేడు బీజేపీ అనుసరిస్తున్న విధానాలతో సమాజంలో అసమానతలు పెరిగి పేదలు మరింత పేదలుగాను కార్పొరేట్ శక్తులకు కోట్లాది రూపాయల్ని బ్లాక్ మనీ వెనకేసుకుంటున్నారు అని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు అమ్ముతున్నారు, రాష్ట్రపతి ని రాజకీయాలకు వాడుకుంటున్నారు అని అన్నారు. ఏవిధంగా వికసిత భారత్ అవుతుంది. కార్పోరేట్ సంస్థల్ని అమ్ముకోవడం వికసిత్ భారత్ అవుతుందా? రాజ్యాంగాన్ని చిన్నా భిన్నం చేయడం వికసిత్ భారత్ అవుతుందా? రాహుల్ గాంధీ మీ గుండెల్లో నిద్రబోతడు, రాబోయే రోజుల్లో మీకు గుణపాఠం తప్పదని రాహుల్ గాంధీ 140 కోట్ల ప్రజలకి ప్రతినిధిగా లోక్ సభలో ప్రతి పక్ష నేతగా దేశం పట్ల తపన.. ప్రజల పట్ల ప్రేమ..యువతకు స్ఫూర్తిగా, సత్యం పట్ల నిబద్ధత.. విలువల పట్ల విధేయత.. ప్రజాస్వామ్యం అంటే ఎనలేని నమ్మకం.. సామాన్యుల ఆకాంక్షలకు గొంతుకగా రాజ్యాంగ విలువలకు రక్షణగా..భవిష్యత్తు భారతానికి నాయకుడిగా.. ముందుకు సాగుతున్నారు అని అన్నారు.




## లయన్స్ క్లబ్ నూతనకల్ శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** లయన్స్ క్లబ్ నూతనకల్ శాఖ నూతన కార్యవర్గ యంసోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల అధ్యక్షులుగా బందు కృష్ణయ్య, కార్యదర్శిగా నాగం సుధీర్ రెడ్డి కోశాధికారిగా రవీందర్. జివిల్టి కోఆర్డినేటర్ సాదు రామకృష్ణారెడ్డి, ఏలేటి నారాయణరెడ్డి ఎల్సిఐఎఫ్, షేక్ నాగులు మీరా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ సాబాది వెంకట్రెడ్డి క్లబ్ అడ్మినిస్ట్రేటర్, షేక్ యాకూబ్ అలీ జివెంటి, కోన గంగరాజు జీఎస్టీ, బి మల్లయ్య మార్కెటింగ్ చైర్ పర్సన్‌గా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని జిల్లా లయన్స్ క్లబ్ వైస్ గవర్నర్ కె.వి ప్రసాద్ గ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్,గుడిపూడి వెంకటేశ్వరరావు నూకల వెంకట్రెడ్డి,పెండెం చంద్రశేఖర్ కొండ సంతోష్ కొండపల్లి లక్ష్మారెడ్డి ఉప్పుల రవీంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి బిఆర్ఎస్ నేతలు ఆర్థిక సహాయం

- పాల్వాయి స్రవంతి 10 వేల రూ
- బిఆర్ఎస్ గ్రామ శాఖ 10 వేల రూ
- అశోక్ కుటుంబానికి అండగా బిఆర్ఎస్ నేతలు

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు మండల పరిధిలోని ఎలుగలగూడెం గ్రామానికి చెందిన నిరుపేద ఈదులకంటి అంజయ్య జయమ్మ దంపతులకు కుమారుడు అశోక్ ఇటీవల ఆకస్మికంగా మృతి చెందారు..బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి 10 వేల రూ ఎంఎ , గ్రామ శాఖ ఆధ్వర్యములో 10 వేల రూపాయలు మొత్తం 20 వేల రూపాయలను గ్రామ మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ నాయకులు మేకల శ్రీనివాస్ రెడ్డి గ్రామ శాఖ తో కలిసి కుటుంబ సభ్యులకు అందజేశారు. కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు..శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...చేతికి ఎదిగిన కుమారుని కోల్పోవడం బాధాకరమన్నారు..ప్రభుత్వం తరుపున అశోక్ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు..సురిగి రవి,లింగస్వామి, ధాం మహేష్, ఈదులకంటి శంకరయ్య, తాండారు లింగస్వామి, దొంకల పరమేశ,మారయ్య,ఈదులకంటి సైదులు ,కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



# దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం

**కూకట్ పల్లి, జూన్ 30 (క్రైమ్ మిర్రర్) :** సమ్మె ను జయప్రదం చేద్దాం అని సమ్మె నోటీసులు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు సబియా మాట్లాడుతు శతాబ్ద కాలంగా కార్మికవర్గం అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లుగా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. ఈ చర్యలు భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 19(1)సి, ఆర్టికల్ 21, 24, 39(డి)కి విరుద్ధమైనవి. కోడ్స్ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుంది. కార్మికుల సమిష్టి బేరసారాల శక్తి నిర్వీర్యం చేయబడుతుంది. సమ్మె హక్కుకు సైతం పరిమితులేర్పడతాయి. ఉద్యోగ భద్రత, ఉపాధి కోల్పోతారు, కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుంది అని కార్మిక సంఘాలు భావించాయి. వీటితో పాటు ఆరోగ్య రంగాన్ని ప్రైవేటీకరణ చేస్తు నిర్వీర్యం చేస్తున్నది. ఆశా వర్కర్లకు నేటికీ స్థిర కనీస వేతనం నిర్ణయం చేయకుండా కేంద్ర ప్రభుత్వం మోసం చేస్తున్నది. 2025 జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో మా సంఘం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) కూడా పాల్గొనాలని నిర్ణయించాము. సమ్మె జయప్రదం చేద్దాం అని ఆశలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో సబియా, నాజిమా, లలిత, పద్మ, రుక్మిణి, స్వర్ణ, అఫ్రీన్, స్వప్న, సరిత, ఉమారాణి, కళ్యాణి, రాణి, కళావతి, సోమలత తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్లు:1. నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి. 2. 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి. ఆశా వర్కర్లను కార్మిక చట్టాల పరిధిలోకి తేవాలి.

3. ఆశా వర్కర్లకు స్థిర కనీస వేతనం నెలకు రూ.26,000/- లుగా నిర్ణయించాలి.

4. 45వ మరియు 46వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసుల ప్రకారం ఆశా వర్కర్లకు పెన్షన్ మరియు ఇతర సామాజిక భద్రతా ప్రయోజనాలను కల్పించాలి.

5. ఆశా వర్కర్లను 3వ తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. 6. ఆశా వర్కర్లను (యన్హెచ్ఎం)ని శాశ్వత ఆరోగ్య కార్యక్రమం (పథకం)గా నిర్ణయించాలి.

7. దేశవ్యాప్తంగా ఒకేవిధమైన పని పరిస్థితులు అమలులోకి తేవాలి. 8. వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, 20 రోజుల క్యాజువల్ సెలవులు మరియు వేతనంతో కూడిన మెడికల్ సెలవులను నిర్ణయించాలి.

9. రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ ప్రకటించే వరకు పదవీ విరమణ ఉండరాదు. 10. సీనియారిటీ ప్రాతిపదికన ఆశా వర్కర్లను (ఎయనియం) పోస్టుల్లో పదోన్నతి కల్పించాలి. 11. అన్ని పిహెచ్సిలు/యుపిహెచ్సీలు మరియు జిల్లా, రాష్ట్ర ఆసుపత్రులలో ఆశాలకు విశ్రాంతి గదులు ఏర్పాటు చెయ్యాలి.